వ్యాస కౌముది



**మనభారతం** **డా.వల్లూరుపల్లి శివాజీరావు**

# 142
# మహాత్మా గాంధి-49



**ఢిల్లీలో ఉన్న పరిస్థితులు, శరణార్థులు**

కలకత్తాలో ఉన్న విపత్కర పరిస్థితులను సరిదిద్ది చివరిసారిగా ఆ నగరాన్ని వదలి 1947 సెప్టెంబర్ 7న గాంధీజీ ఢిల్లీ వెళ్లారు. దగ్గరలో ఉన్న ఢిల్లీ స్టేషన్ లో రైలు దిగినప్పుడు ఎప్పుడూ కళకళలాడే ఆ నగరం “City of the Dead” గా మారిందని తెలిసింది. జామియా మిలియా విశ్వవిద్యాలయంలో (Jamia Millia Islamia)లో, ముస్లింలను హిందువులను, సిక్కులను ఊచకోత కోశారని, ఈ విద్యాలయం స్థాపకుడు Dr. Zakir Hussain (భవిష్యత్తు ప్రెసిడెంట్: 1967-69) తృటిలో ఎలా తప్పించుకున్నారనే విషయం, తదితర దారుణమైన సంఘటనలను గురించి విన్నారు. పాకిస్తాన్ నుండి వెళ్లే రైళ్లు, వెళ్ళే రైళ్లు వందలాది హిం దువుల, ముస్లింల, సిక్కుల శవాలను తీసుకెళ్లాయి అన్న సంగతి గురించి కూడా విన్నారు. “అ మృతసర్ స్టేషన్ శ్మశానవాటికలుగా మారాయి” అని పత్రికా విలేఖరులు నివేదించారు. ఢిల్లీలో జరిగిన హత్యల గురించి గాంధీజీ విని “ఈ రోజు భారతదేశం శ్మశాన వాటికగా మారింది” అని అర్థమయింది. పాకిస్తాన్ నుండి దయనీయమైన స్థితిలో పారిపోయి వచ్చిన సిక్కు శరణార్థులు, Panipat ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చినప్పుడు హిందూ స్టేషన్ మాస్టర్‌ని, ముస్లిం అనుకుని, తల నరికి చంపా రు. ఆ తరువాత ఆవేశంలో సిక్కులు ముస్లింలను చంపటానికి వారు నివసించే ప్రాంతాలకు బయలుదే రారు. కనిపించిన ముస్లింలపై హత్యలు మొదలయ్యాయి. పానిపట్ ముస్లింలకు సహాయం చేయటానికి వెళ్లిన మహాత్మా అక్కడ ఉన్న

హిందువులు, సిక్ఖులకు “Go embrace the Muslims of this community and ask them to remain;....Stop them from leaving for Pakistan” అని సలహా ఇచ్చారు.

గాంధీజీ పానిపట్ లో ఉన్నారన్న సంగతి అచ్చట ప్రజలకు తెలిసి, వెంటనే అనేక మంది ముస్లిం లు, హిందువులు, సిక్ఖులు ఆయన వద్దకు వచ్చారు. వారిని ఉద్దేశించి ఇచ్చిన ఉపన్యాసంలో “మనం అందరం హిందువులు, సిక్ఖులు, ముస్లింలు, క్రైస్తవులు; భారతమాత కుమారులు, కుమార్తెలుగా జన్మిం చాం. అటువంటివాళ్ళం ఒకరినొకరు హింసతో దహించుకుపోవటం అనాగరికం. క్రూరత్వం, ప్రతీకార వాంఛ అమానవీయం. అటువంటి వాటిని మన మనస్సులలోకి రానీయవద్దు......మీ బాధల్లో నైతిక విజ యానికి బీజములు వెతుక్కోండి” అని వేడుకున్నారు.

ఈ మాటలు విన్న అచ్చటి ప్రజల మనస్సులలో కదలిక ప్రారంభించింది. అక్కడే ఉన్న ఒక సా యుధ సిక్ఖు వ్యక్తి తన ప్రక్కన ఉన్న ముస్లింకి చేయి చాచాడు. శీతాకాలపు గాలికి వణుకుతున్న సిక్ఖు శర ణార్థికి ఒక ముస్లిం కోటు అందించాడు. ఇతర ముస్లింలు శరణార్థుల కోసం వారి ఇళ్ల నుండి ఆహారం, నీరు తీసుకురావటం ప్రారంభించారు.

1947 నవంబరు 15 న జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో గాంధీజీ “మహ్మదీయుల జీవితాలను రక్షించటం కాంగ్రెస్ పార్టీ ముఖ్య బాధ్యత, రాజకీయ కర్తవ్యం. .... నేడు మనదేశంలో ముస్లింలు సురక్షితంగా జీవించలేని ప్రదేశాలు అనేకం ఉన్నాయి.... వారిని నడుస్తున్న రైళ్ల నుండి బయ టకు విసిరేన దుర్మార్గ సంఘటనలు చాలా జరిగాయి. హిందువులకు మాత్రమే భారతదేశం, ముస్లింల కు పాకిస్తాన్ ప్రత్యేక దేశమని చెప్పుకుంటే అది సముచితం కాదు. ఈ దేశంలో అన్ని మతాలవారు కలసి మెలసి జీవిస్తేనే మనం సాధించిన స్వాతంత్రానికి పరమార్థం ఉంటుంది.....ముస్లింలందరినీ నేరస్థులు గా పరిగణిస్తే అది దేశాన్ని కించపరచటమే.... మైనారిటీ ప్రజల జీవితాలను బలవంతంగా దిగజార్చితే అది దేశం నైతికతను దిగజార్చుతుంది” అని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు.

**నాథూరామ్ గాడ్సే**

1947 నవంబర్ 1 సాయంత్రం పూనా (పూణె) నగరంలో ఇద్దరు యువకులు దేశంలో జరుగుచున్న రాజ కీయాలు గురించి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. వారు 37 ఏళ్ల “నాథూరామ్ గాడ్సే” (Nathuram Godse), 34 ఏళ్ల నారాయణ్ ఆప్టే (Narayana Apte). ఆగస్ట్ 15 నుంచి, పూణె పోలీసులు గాడ్సే, ఆప్టే, లతో పాటు నగరంలోని ఇతర తీవ్రవాదులపై నిఘా ఉంచారు.

గాడ్సే, ఆప్టే దృష్టిలో గాంధీజీ అహింసా విధానం వల్ల తమ శత్రువులనుండి హిందువులకు రక్ష ణ లేకుండా పోయింది. ఇప్పుడు, హిందూ శరణార్థులు ఆకలితో అలమటిస్తున్నప్పుడు గాంధీజీ ముస్లిం అణచివేతదారులను సమర్థించలేదు. అత్యాచారం నుండి తమను తాము రక్షించుకోటానికి హిందూ స్త్రీలు బావులలోకి దూకేస్తున్నారు.....ఈ బాధితుల్లో ఒకరు నా తల్లి కావచ్చు!” అని గాడ్సే ఆక్రోశించాడు.

బ్రాహ్మణ కుటుంబానికి చెందిన నాథూరామ్, అతని తమ్ముడు గోపాల్ గాడ్సే సనాతన సాంప్ర దాయం పాటిస్తూ నెలకు Rs. 15 రూపాయలు సంపాదించే ఒక పోస్ట్ మాన్ 'వినాయక్ గాడ్సే' పుత్రులు. నాథురామ్ ఒకప్పుడు గాంధీజీ అనుచరుడు. అయన నడిపిన Civil Disobedience ఉద్యమంలో పా ల్గొని జైలుకు కూడా వెళ్లిన వ్యక్తి.

**గాంధీజీ చివరి నిరాహార దీక్ష, దానికి గల కారణాలు**

1947 డిసెంబర్ మొదటి వారంలో గాంధీజీ కార్యదర్శి "Pyrelal Nayar" మహాత్మా అత్యంత విచారంలో ఉన్నట్లు గుర్తించాడు. స్వాతంత్రం వచ్చేవరకు తన వెంట ఉన్న సహచరులు, అనుచరులు ఈరోజున అధి కార గర్వంతో తనకు దూరమై, అవినీతి దగ్గరికి చేరినట్లు కనపడింది. దేశంలో పెరుగుతున్న అవినీతిని గమనించి గాంధీజీ నెహ్రు, పటేల్ లను తీవ్రంగా విమర్శించారు. శరణార్థులు ఆకలితో అలమటిస్తుంటే మంత్రులు విలాసవంతమైన విందులలో మునిగి తేలుతున్నారు.... అధికారదర్పంతో ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోవడంలేదు.

1948 జనవరి 12 న హిందూ-ముస్లిం ఐక్యత కోసం, ముస్లిం ప్రజలు భారతదేశంలో సురక్షితంగా నివసించటానికి ఒక నిరాహార దీక్ష తలపెట్టటం జరిగింది. విద్యా మంత్రి Maulana Azad కు ఈ సంగతి తెలియజేస్తూ తన దీక్ష విరమించటానికి 7 షరతులు నిర్దేశించారు. అవి:

1. దక్షిణ ఢిల్లీలో ఉన్న Mehrauli లోని Khwaja Bakhtiyar మందిరంలో మరో 9 రోజులలో జరగబోయే Urs పండుగ నిరాటంకంగా, శాంతియుతంగా జరగాలి.
2. ఢిల్లీలో ముస్లింలకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో గృహాలుగ, దేవాలయాలుగా మార్చిన 100 మసీదు లను వారికి తిరిగి ఇచ్చివేసి, వాటిని పునరుద్ధరించాలి.
3. పాత ఢిల్లీలోని మహ్మదీయులను నగరంలో స్వేచ్ఛగా తిరగనీయాలి.
4. ముస్లిమేతరులు (హిందువులు, సిక్ఖులు) పాకిస్తాన్ నుంచి వచ్చే ముస్లింలను స్వాగతించాలి; వారికి ఏ అడ్డంకి కలగకూడదు.
5. మహమ్మదీయులను రైళ్లల్లో అడ్డంకులు, ప్రమాదం లేకుండా ప్రయాణం చేయనీయాలి.
6. మహమ్మదీయులను ఆర్థిక బహిష్కరణ చేయకూడదు.
7. మహ్మదీయులు నివసించే ప్రదేశాలలో వారి అనుమతితోనే హిందూ శరణార్థులకు నివాసాలు ఏర్పా టు చేయాలి.

ఈ షరతులతో పాటు మరొక ముఖ్య వివాదాస్పద సమస్య కూడా ఉంది. అది ఐక్య భారతదేశం నుంచి విడివడి పాకిస్తాన్ ఏర్పడినప్పుడు 50 కోట్ల రూపాయలు ఈ నూతన దేశానికి ఇవ్వవలసిఉంది. దానిని పాకిస్తాన్ డిమాండ్ చేసినా, నెహ్రు ప్రభుత్వం నిలిపివేసింది. ఈ మొత్తాన్ని పాకిస్తాన్ కు ఇవ్వా లనేది గాంధీజీ మరొక ముఖ్య షరతు. హిందువు అయిన

గాంధీజీ చేపట్టిన ఈ నిరాహార దీక్ష చాలా మందిని దిగ్భ్రాంతికి లోను చేసింది. అత్యధికులు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

జనవరి 13, 1948న గాంధీజీ చేపట్టిన నిరాహార దీక్ష ఢిల్లీకి 700 మైళ్ల దూరంలో, పూనాలో ఉన్న కొంతమంది అతివాద నాయకులకు ఏమాత్రం నచ్చలేదు. దీనిని బ్లాక్‌మెయిల్‌గా (బెదిరించటం) భా వించారు. ఆ రోజునుంచి ఈ మహాత్ముడిని ఈ లోకంలో ఉంచకూడదని నిర్ణయించి దానికి కార్యాచరణ ప్రారంభించారు. ఈ బాధ్యత నాథూరామ్ గాడ్సే, నారాయణ్ ఆప్టే తీసుకోవటం జరిగింది.

**గాంధీజీ చివరి నిరాహార దీక్ష**

గాంధీజీ జీవితంలోని చివరి నిరాహార దీక్ష (18 వది) 1948 జనవరి 13 న ఉదయం 11.55 న ప్రారంభ మయింది. తనలో బలం, శక్తి ఉన్నంతవరకు ఈ నిరాహార దీక్ష కొనసాగిస్తానని ఆయన తెలియజేశారు.

జనవరి 14 బుధవారం రోజున అయన తెల్లవారుఝామున 3.30 లకు లేచి గీతాపారాయణం చే శారు. అప్పుడు అయన రెండవ పుత్రుడు 'దేవాదాస్' వచ్చి "మీరు మరణించిన తరువాత సాధించలేని వాటిని జీవించి ఉన్నప్పుడే సాధించగలరు" అని దీక్ష విరమించమని విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్నం ప్రధాన మంత్రి నెహ్రూ, ఉప ప్రధాన మంత్రి పటేల్, ఇతర మంత్రులు ఆయన వద్దకు వచ్చినప్పుడు పాకిస్తాన్ కు ఇవ్వవలసిన 50 కోట్లు వెంటనే జిన్నాకు పంపించమని గాంధీజీ డిమాండ్ చేసినప్పుడు మంత్రులకు, ముఖ్యంగా పటేల్ కు కోపం తెప్పించింది. అప్పుడు నెహ్రూ ఆ పైకాన్ని ఎందు కు నిలుపు చేయవలసి వచ్చిందో వివరించారు. కాని గాంధీజీ తన వాదనలు వినిపిస్తూనే ఉన్నారు.

ఆ రోజంతా ఆయనను దర్శించిన హిందు, సిక్కు, ముస్లిం నాయకులు ఆయనను ఉపవాసాన్ని విరమించమని వేడుకున్నారు. మొట్టమొదటిసారిగా తమ నాయకుడు చేస్తున్న నిరాహారదీక్ష వారిలో కొంత మందికి ఆగ్రహాన్ని రేకెత్తించింది.

***జనవరి 15: మూడవ రోజు***

నిరాహార దీక్ష మూడవ రోజున భారత రాజధాని ప్రజల మానసిక స్థితి మారటం మొదలయింది. ఎర్ర కో టలో సమావేశమైన 10,000 ప్రజలకు "మహాత్ముడి ప్రాణం పోతే భారతదేశం ఆత్మ పోయినట్లే" అని మనవి చేసుకున్నారు. ఆయనను రక్షించుకోవాలని ఢిల్లీ వీధులలో కొంతమంది ఊరేగింపులు ప్రారంభించారు.

సాయంత్రం గాంధీజీకి సహాయం లేకుండా నడవటానికి, కూర్చోవటానికి కూడా శక్తి లేదు. మూ డు దశాబ్దాలుగా భారతదేశ ప్రజానీకాన్ని ఉత్తేజపరిచిన సుపరిచితమైన స్వరం ఈరోజు చాలా బలహీ నంగా ఉంది. ఆయన తల తిరిగి

నేలపై అపస్మారక స్థితిలో పడిపోయారు. వైద్యురాలు సుశీలా నాయర్ పరీక్ష చేసి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయక ఆయన శరీరం నీటితో నిండిపోయిందని కనుగొన్నారు,.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, పాకిస్తాన్ ప్రజలలో కూడా భావోద్వేగాలు ఉధృతంగా ఉ న్నాయి. లాహోర్ నుంచి కొంత మంది పంపించిన ఒక టెలిగ్రామ్ లో "ఇక్కడ అందరూ 'గాంధీజీ ప్రాణం మేము ఎలా కాపాడగలం'" అని అడుగుతున్నారు. దేశం అంతటా ముస్లిం లీగ్ నాయకులు తమ శత్రు వును, ప్రత్యర్థిని 'The Archangel of Fraternity' (సోదరభావం యొక్క ప్రధాన దేవదూత) అని పొగ డటం ప్రారంభించారు. మసీదులలో 'Sheikh' లు గాంధీజీని రక్షించమని 'అల్లా'ని ప్రార్థించారు. ముస్లిం
స్త్రీలు 78-ఏళ్లహిందూ మహానాయకుడి ప్రాణాలు నిలపమని మసీదులలో తమ దేవుడిని ప్రార్థించారు.

**ఆ రోజు సాయంకాలం భారత ప్రభుత్వం పాకిస్తాన్ కు 50 కోట్ల రూపాయలు పంపించి భారతా వని "మహా-ఆత్మ" (గాంధీజీ) శారీరక బాధను కొంత వరకు తగ్గించారు.**

*జనవరి 16, నాలుగవ రోజు*

గాంధీజీని హత్య చేయాలని నిర్ణయించుకున్న పూణె లోని వ్యక్తులు దేవుడిని దర్శించుకొన్న తరువాత అంతకు ముందు రోజు దాచిన ఆయుధాలను బయటకు తీశారు. అందులోనుంచి ఆప్టే ఒక పిస్టల్ ను తీసి దీనితో గాంధీజీని చంపాలని నాథురాం గాడ్సేకు సూచించాడు.

ఆ రోజు గాంధీజీ ప్రాణం ప్రమాదంలో పడిందని తెలుసుకున్న వందలాది ఢిల్లీ వాసులు "Save Gandhi's Life" కమిటీలను ఏర్పరచి అయన సూచించిన 7 షరతులు అంగీకరించమని నెహ్రూ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. Post Office ఉద్యోగస్తులు లక్షలాది ఉత్తరాలమీద "Save Gandhi's Life---Keep Communal Peace" అని వ్రాసి పంపిణీ చేశారు. గాంధీజీ భద్రత కోసం మసీదులలో ప్రార్థనలు చే శారు. బొంబాయిలో అస్పృశ్యులు "Your Life Belongs to Us" అని గాంధీజీకి టెలిగ్రాములు పంపిం చారు. హిందువు, ముస్లిం, సిక్కుల 'శాంతి దళాలు' (Peace Brigades) చేతుల్లో చేతులు వేసి "మా ప్రా ణాలకంటే గాంధీ ప్రాణం మరింత విలువైనది" అంటూ గాంధీజీని నిరాహార దీక్ష విరమించమని ఢిల్లీ వీధులలో పాద యాత్రలు చేస్తూ అభ్యర్ధించారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మూతబడ్డాయి.

ఈ సమయంలో, గాంధీజీ ఆయాస పడుతూ "భారతదేశం, పాకిస్తాన్‌లో శాంతి తిరిగి రాకపోతే "నాకు జీవితం మీద ఆసక్తి ఉండదు; అదే ఈ త్యాగం యొక్క అర్థం" అని తెలియజేశారు.

*జనవరి 17 (శనివారం)*

ఆరోజు ఉదయం గోపాల్ గాడ్సే (నాథూరామ్ గాడ్సే తమ్ముడు) గాంధీజీని హత్య చేయటానికి ఢిల్లీకి రైలు లో బయలుదేరాడు. తన వెంట Narayan Apte కు 200 రూపాయలు చెల్లించి 0.32-caliber పిస్టల్

(Beretta M1934) వెంట తీసుకువెళ్లాడు. ఢిల్లీలో నాథూరామ్, అతని సహచరులు గాంధీజీని ఒక కంట కనిపెడుతూ ఉన్నారు. ఆ మూడవరోజున గాంధీజీ ఆరోగ్యం క్లిష్ట పరిస్థితిలో ఉన్నా, ఆయన మనస్సు, ఆలోచనలు స్పష్టంగానే ఉన్నాయి.

గాంధీజీ మూత్రపిండాలకు జరిగే హాని నివారించటానికి సుశీల ఆయనను నీరు, పండ్ల రసం త్రాగమని వేడుకున్నా అయన తిరస్కరించారు. ఆ సమయంలో గాంధీజీ ప్రియ శిష్యుడు నెహ్రూ వచ్చి దీక్ష విరమించమని కన్నీళ్లతో వేడుకున్నారు. ఆ రోజు మధ్యాహ్నం లక్ష మంది ఢిల్లీ వాసులు నడుస్తూ "Long Live, Gandhi!" అంటూ మహాత్ముడిని దర్శించారు.

ఆ రోజున గాంధీజీని దర్శించటానికి Birla House కు వచ్చిన వారిలో Karkare, మదన్‌లాల్ కూ డా ఉన్నారు. మనసులో మహాత్మాను హత్య చేయాలనుకున్నా అక్కడ ఉన్న సందర్శకులతో పాటు ఆయ నను నిరాహార దీక్షను విరమించమని వేడుకున్నారు. కాని మదన్‌లాల్ కోపాన్ని అదుపు చేసుకోలేక అక స్మాత్తుగా గాంధీజీని హత్య చేయటానికి ముందుకు దూకబోయాడు. దీనిని చూసిన ఇద్దరు పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. సందర్శకులు అందరు వెళ్ళిపోయిన తరువాత పోలీసులు మదన్ లాల్ ను ఏమీ ప్రశ్నించక వదిలివేశారు.

ఆ రోజు సాయంత్రం గాంధీజీ పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉంది. మూత్ర విసర్జన కష్ట తరంగా మారింది. ఆ సమయంలో ప్యారేలాల్ ఒక Peace Committee సందేశం తీసుకొచ్చారు. ఆ కమిటీ "సంఘాల మధ్య శాంతి, సామరస్యం మరియు సౌభ్రాతృత్వాన్ని పునరుద్ధరిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ సంత కం చేసిన పత్రం." దానిని చూసి గాంధీజీ అసంతృప్తి వెల్లడించారు. ఆ పత్రం మీద ఇద్దరు ముఖ్యనా యకుల సంతకాలు లేవు. అప్పుడు మహాత్మా "ఏదీ తొందరపడి చేయకూడదు; ఆ ఇద్దరి పాషాణ హృ దయాలు కరిగే వరకు నేను ఉపవాసం విరమించను" అని ప్యారేలాల్ కు చెప్పారు.

### *జనవరి 18 (ఆదివారం)*

ఆ రోజు తెల్లవారు ఝామున గాంధీజీ పరిస్థితి ఒక్కసారిగా అధ్వాన్నంగా మారింది. ఉదయం 11 గంటల సమయంలో ఒక గంట సేపు అయన అపస్మారక స్థితిలో ఉన్నారు. బాపూజీ కోరిన ఆ ఇద్దరు నాయ కుల సంతకాలు చేయకపోతే ఆయన ప్రాణాలు నిలవటం చాలా కష్టం.

ఆ సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ బిర్లా హౌస్‌కు చేరుకున్నప్పుడు గాంధీజీ తన మంచంపై అపస్మారక స్థితిలో ఉన్నారు. అప్పుడు వైద్యులు ఒక తడి గుడ్డ ఆయన తలపై పెట్టి న కొంతసేపటికి స్పృహ వచ్చిన తరువాత ఆయన తన మంచం చుట్టూ నిలబడిఉన్న సిక్ఖులు, ముస్లిం లు, పార్సీలు, క్రైస్తవులు, కాంగ్రెస్

నాయకులు, అంటరాని హిందువులు, కాషాయ వస్త్రాలు ధరించిన సాధువులు, ఇతర పార్టీల నాయకులు, పాకిస్తాన్ హైకమీషనర్, తదితరులను చూశారు.

అప్పుడు రాజేంద్ర ప్రసాద్ గాంధీజీకి ఆయన కోరిన 7 షరతుల పత్రం చూపించారు. అందులో అందరి సంతకాలు ఉన్నాయి. దానిని చూసి, సంతృప్తిపడి మహాత్మా ఇలా అన్నారు: "భారతదేశం హిం దువుల కోసం, పాకిస్తాన్ ముస్లింల కోసం మాత్రమే ఉండాలని అనుకునే మూర్ఖత్వం కంటే మరొకటి ఉం డదు. మొత్తం భారతదేశం, పాకిస్తాన్‌లను సంస్కరించడం కష్టం. కాని మనం మన మనస్సులను ఒక మంచి పనిమీద కేంద్రీకరిస్తే దానిని సాధించటం సులభతరం అవుతుంది. ఇవన్నీ విన్న తర్వాత కూడా నేను నా ఉపవాసాన్ని విరమించుకోవాలని మీరు కోరుకుంటే, నేను అలాగే చేస్తాను. భారతదేశం సరి అయిన మార్గంలో నడవనప్పుడు నాకు మరణం తప్ప ఇంకేమీ ఉండదు." వెంటనే అక్కడవున్న నాయ కులందరూ అయన మంచం దగ్గరకు వెళ్లి ఈ ఒడంబడికకు తమ పూర్తి మద్దతు ఉందని ఆయనకు భరోసా ఇవ్వటం జరిగింది.

వీరి ప్రతిజ్ఞలకు సంతృప్తిపడి గాంధీజీ తన మునిమనవరాలు 18 ఏళ్ల Manu (మనుబెన్ గాంధి) ను పిలిచి: "నేను నా నిరాహారదీక్ష విరమిస్తున్నాను; ఇది దేవుడి ఆజ్ఞ" అని ఒక కాగితం మీద వ్రాసి ఆమె కు ఇచ్చారు. ఆయన వ్రాసిన ఆ పదాలు బయటకు చదివిన వెంటనే, అక్కడ ఉన్న వారందరు హర్షాతి రేకంతో ఉప్పొంగిపోయారు. అప్పుడు **"మను"** ఆయనకు గ్లూకోస్ రసం ఇచ్చి త్రాగించారు. గాంధీజీ వెం టనే శక్తిని పుంజుకున్నారు.

మూడు గంటల తరువాత గాంధీజీ మేక పాలు, బత్తాయి రసం తీసుకున్నారు. కొంతసేపు తరు వాత ఆయన తన చరఖా (spinning wheel) తిప్పుతూ "Bread obtained without labor is stolen bread. I have now started to take food, therefore I must labor" అని అన్నారు.




1948 జనవరిలో 18 వ నిరాహార దీక్ష (చివరి దీక్ష) సమయంలో గాంధీజీ

----------సశేషం---------

*గాంధీజీ దారుణ హత్య, దానిని గురించిన వివరాలు తదుపరి సంచికలో తెలుసుకుందాము.*

COMMENTS